# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

బుధవారం, నవంబర్ 22, 2023 పేజీలు :





## ధర్మారెడ్డి మంచి నాయకుడు, మంచి చేసే వారిని గెలిపించండి

**- హెూమ్ మంత్రి మహ్మద్ అలీ**
**- మైనారిటీల కోసం అండగా నిలిచిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ**
**- ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా**

**పరకాల, నవంబర్ 21, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలోని పరకాల పట్టణం నందు ఎంఎన్ఆర్ ఫక్షన్ హల్ లో జరిగిన మైనారిటీల ఆత్మీయత సమ్మేళనంలో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హెూమ్ మంత్రి మహ్మద్ అలీ, పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర హెూమ్ మంత్రి, ఉప ముఖ్యమంత్రి మహ్మద్ అలీ మాట్లాడుతూ ధర్మారెడ్డి మంచి నాయకుడని, వారు నియోజకవర్గంను చాలా అభివృద్ధి చేసారని, మైనార్టీ కోసం ఎంతో చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ గెలవాలంటే ధర్మారెడ్డి గెలవాలని వారిని అధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని అన్నారు. ధర్మారెడ్డి గెలిస్తే కేసీఆర్ ని గెలిపించినట్టని, కేసీఆర్ గెలిస్తే మన మైనార్టీల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారని అన్నారు. ధర్మారెడ్డి కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ లాగా బోలా వ్యక్తిని, కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల బాగుకోసం ఏ విధంగా ఆలోచిస్తారో, ధర్మారెడ్డి కూడా తన నియోజకవర్గ ప్రజల కోసం అదే విధంగా ఆలోచిస్తారని అన్నారు. కేసీఆర్ తప్ప ఏ నాయకుడు మన వర్గంను అదుకోలేదని ఒక్క కేసీఆర్ తప్ప ఎవరూ లేరని అలాంటి నాయకుడిని మనం కాపాడుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ గతంలో పరిపాలించిన పార్టీలు ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్ గానే చూశాయని, స్వాతంత్ర్యం వచ్చి ఆరు దశాబ్దాలు దాటినా మైనారిటీల బతుకులు మారలేదని, వెలుగులు కానరాలేద అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం

-మిగతా 2లో

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలే రేపు అధికారంలోకి తీసుకురాబోతున్నాయి



**భీమదేవరపల్లి, నవంబర్ 21, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ముల్కనూర్ లో మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి ఇంటి వద్ద నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన కర్ణాటక యువజన గిరిజన క్రీడా శాఖల మంత్రి నాగేంద్ర మరియు మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య ఏఐసీసీ సెక్రెటరీ క్రిస్టోఫర్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ పాల్గొనగా కర్ణాటక మంత్రి మాట్లాడుతూ కర్ణాటకలో ఐదు గ్యారంటీ పథకాలతో ప్రజల్లోకి వెళ్లి విజయం సాధించామని మహిళలకు పెద్దపీట వేశామని మహాలక్ష్మి స్కీం ద్వారా రెండు వేల రూపాయలు కర్ణాటకలో ఇచ్చామని ఉచితంగా మహిళలకు బస్సు ప్రయాణాలు ఏర్పాటు చేశామని అధికారంలోకి వచ్చిన వెంటనే మొట్టమొదటి సంతకాన్ని ఐదు గ్యారెంటీ ల పై చేశామని అదేవిధంగా తెలంగాణలో కూడా ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తామని నాగేంద్ర పేర్కొన్నారు. బిఆర్ఎస్ అబద్ధపు ప్రచారం చేస్తున్నాయని వారి అబద్ధపు మాటలు తిప్పి కొట్టడానికి కర్ణాటక మంత్రి అయినా నేను నిజా నిజాలు ప్రజలకు తెలియజేయడానికి ఇక్కడకు వచ్చానని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి కనిపిస్తుందని గత తొమ్మిది సంవత్సరాలలో ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సతీష్ బాబు చేసింది శూన్యమని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేగా వినయ్ భాస్కర్ గెలిచిన తరువాత అభివృద్ధి శూన్యం

### నాయిని రాజేందర్ రెడ్డి

**హనుమకొండ, నవంబర్ 21, మనం న్యూస్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వినయ్ భాస్కర్ ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి నగరంలో భూ కబ్జాలు, బెల్ట్ షాపులు, గుట్కా గంజాయి మయమైందని అభివృద్ధి మాత్రం శూన్య మేనని 31 డివిజన్ న్యూ శాయంపేట లో జరిగిన ప్రజాదీవెన యాత్రలో నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజాదీవెన యాత్ర మంగళవారం హన్మకొండ 31 వ డివిజన్ లో కాకతీయ హిల్స్ నుండి ప్రారంభమై పద్మాక్షి వాడ, చాకలివాడ, ఎస్సీ కాలని హరిజనవాడ, కాపువాడ మీదుగా సాగి గాంధి విగ్రహం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య మానవుల నడ్డి విరుస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో చౌక ధరల దుకాణంలో 11 రకాల సరుకులు ఇచ్చినం. నేడు ఈ బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం ఒక బియ్యం మాత్రమే ఇచ్చి మోసం చేసింది. దారిద్ర్య రేఖువకు దిగువగా ఉన్న పేద ప్రజలకు ఉచితంగా రేషన్ కార్డులు ఇచ్చి ఆదుకుంది గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం, విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్మెంట్ ప్రవేశపెట్టి ఉన్నత చదువులు చదువుకోవటానికి అవకాశం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ రోజు ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇండ్లు ఇచ్చి ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సార్లు అధికారంలో ఉండి కూడా పేద ప్రజలకు ఇంతవరకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదు ఎమ్మెల్యే వినయ్ భాస్కర్.

బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంవత్సరానికి 100 చొప్పున 57 ఏళు ్ళ దాటినా వారికీ కొత్త పెన్షన్లు ఇస్తానని చెప్పినారు ఇప్పటి వరకు ఏ ఒక్కరికి కొత్త పెన్షన్లు ఇవ్వలేదు. అర్హత ఉన్న వారికి కూడా వృద్దాప్య పెన్షన్లు వికలాంగుల పెన్షన్ లు రాలేదు

గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం చేసింది. ఇప్పుడు ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఏం ఏం చేస్తున్నాయో ప్రజలు అర్థం చేసుకోవాలి. తెలంగాణా ఉద్యమకులు, మేధావులు, విద్యార్థులు కలిసి కట్టుగా ఉండి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కేసిఆర్ ను గద్దె దించేందుకు సిద్ధం కావాలి. ఆ శక్తి మీ దగ్గర ఉంది మీ ఓటే మీ ఆయుధం కాబట్టి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, డివిజన్ అధ్యక్షుడు అన్నేశ్వరపు సురేందర్, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రాజాలి, మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు, మాజీ అధ్యక్షుడు సత్తు రమేష్, బండారి మురళి పాల్గొన్నారు.









# కాంగ్రెస్ చేతిలో కారు పంచర్ కావాల్సిందే





**-10 సంవత్సరాలుగా జనగామను దోచుకుతిన్నారు**

**-కొమ్మూరి ప్రచార హెూరు జిల్లా కేంద్రంలోని వ్యాపార వాణిజ్య కేంద్రాల వద్ద కొమ్మూరి ప్రచారం**

**జనగామ, నవంబర్ 21, మనం ప్రతినిధి :** 10 సంవత్సరాలుగా అవినీతికి పాల్పడిన కారు నాయకులకు కాంగ్రెస్ చేతిలో పరాభవం తప్పదని జనగామ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరు ప్రతాపరెడ్డి అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ కావాలని కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టే ప్రతి పథకం అర్హులైన వారికి అందించేందుకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల ముందుకు వస్తున్నామని అన్నారు. కారు నాయకులు వస్తే కాలగర్భంలో కలిపేస్తారని ఇందుకుగా ప్రతి ఒక్కరూ ఆలోచించి హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలే

- **సంఘాల ద్వారా మత్స్య సంపద పెంచేలా చర్యలు**
- **చట్టాల అమలు హక్కుల కల్పనలో కాంగ్రెస్ విఫలం**
- **రూపాయి పెట్టుబడి లేకుండా ఆర్థికంగా ఎదిగేలా చర్యలు**
- **ఇతర రాష్ట్రాలకు చేపలను ఎక్స్‌పోర్ట్ చేసే స్థాయికి ఎదుగాలే**
- **బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్**



**కమాన్‌పూర్ నవంబర్ 21 మనం న్యూస్ :** నిండుకుండలా ఉన్న గోదావరి నది, గుండారం రిజర్వాయర్, చెరువులను వాడుకుని ముదిరాజ్‌లు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదుగాలన్నదే తన ఆకాంక్ష అని బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. బుధవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్బంగా కమాన్‌పూర్ మండలం %ఖచీ% ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ముదిరాజు ల ఆత్మీయ సమ్మేళనం లో రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ తో కలిసి పాల్గొని మాట్లాడారు. ముదిరాజ్‌లు తనపిల్లలకు ఉద్యోగాలు ఇప్పించాలని అడుగుతున్నారని, అయితే తూర్పు పశ్చిమ గోదావరి తరహాలో మనమే ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరుకోవాలని, మనం ఉద్యోగం చేస్తే ఒకరి కింద పనిచేయాలని,మనమే ఉద్యోగాలు ఇస్తే వేల మందికి ఉపాధి ఇచ్చినవాళ్లం అవుతామన్నారు. మంథని ప్రాంతంలో సంఘాలను అప్రమత్తం చేసి ఆ సంఘాల ద్వారా మత్స్య సంపద పెంచేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో సొసైటీలు ఒకరి పేరున చెరువులు మరొకరి పేరున ఉండేవని, దీంతో చెరువుల వద్ద అనేక గొడవలు అయ్యేవన్నారు. మంథనిలోని చెరువులు బ్రాహ్మణుల చేతిలో ఉండేవని, వాటిని వాళ్లుముదిరాజ్‌లు, బెస్తవాళ్లకు లీజుకు ఇచ్చేవాళ్లని అన్నారు. తాను ఎమ్మెల్యేగా అయినతర్వాత సమస్యకు పరిష్కారం చూపామని, సొసైటీలకే ఆ చెరువులు అప్పగించామన్నారు. ఈనాడు ఆరోగ్యానికి చేపలు ఎంతో మంచివని, వైద్యులు సైతం మటన్,చికెట్ తినవద్దని చెప్తారేకానీ చేపలు వద్దని చెప్పరని, చేపలకు అంత ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎవరి చేతిలో ఏం ఉండాలని నాటి కాంగ్రెస్ పాలకులు చెప్పలేదని, ఆనాడు కాంగ్రెస్ సర్కార్‌లో చట్టాలు అమలు కాలేదని, హక్కులు కల్పించలేదని ఆయన తెలిపారు. చట్టాలుఅమలు కావాలన్నా ఎవరి హక్కులు వాళ్లకు కల్పించాలన్నా మనవాళ్లే అధికారంలో ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రికేసీఆర్ నాయకత్వంలో ముదిరాజ్‌లను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా అనేక చర్యలు తీసుకున్నారని, రూపాయి పెట్టుబడి లేకుండా లక్షల్లో చేప, రొయ్య పిల్లలు అందించడం జరుగుతుందన్నారు. ముదిరాజ్‌లు ఆర్థికాభివృద్ధి సాధించాలన్నదే బీఆర్ఎస ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. సొసైటీల అధ్యక్షులు ప్రభు త్వం అందించే పథకాలను వినియోగించుకుని సంఘాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా మత్స్య సంపదను పెంచుకోవడంతో పాటు హైదరాబాద్, ఇతర రాష్ట్రాలకు ఎక్స్‌ఫోర్ట్ చేసే స్థాయికి చేరుకోవాలని ఆయన అన్నారు.ఇలాంటి ప్రయత్నాలు మంథని ప్రాంతంలో జరుగాలని, ఇందుకు ఫిషరీస్ చైర్మన్ పిట్టల రవీందర్ సహకారం అందించాలని కోరారు.

## హుస్నాబాద్ నియోజకవర్గంలో
# కొనసాగుతున్న కారు జోరు



**చిగురుమామిడి నవంబర్ 21 మనం న్యూస్ :** కోహెడ మండలం నుండి గవ్వ వంశీధర్ రెడ్డి తన అనుచరులతో గులాబీ గూటికి చేరారు అలాగే ఎల్కతుర్తి మండలం గోపాలపూర్ గ్రామానికి చెందిన హనుమకొండ జిల్లా గౌడ యూత్ అధ్యక్షుడు రంజిత్ గౌడ్ 500 మంది తన అనుచరులతో బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి ఈరోజు హుస్నాబాద్ పర్యటనలో ఉన్న మంత్రి హరీష్ రావు, హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హుస్నాబాద్ గడ్డపై సతీష్ అన్న గెలుపు ఖాయమని నియోజకవర్గాన్ని రెండు పర్యాయాలు గణనీయంగా అభివృద్ధి చేశారని మూడవసారి ఆయనను భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ఆయనకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని నాయకులు వెల్లడించారు.

## ప్రగతి భవన్‌లో గులాబీ కండువా కప్పుకున్న రాజనాల శ్రీహరి




**వరంగల్, నవంబర్ 21, మనం న్యూస్ :** 21-11-2023 వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు లిరాజనాల శ్రీహరిలి హైదరాబాద్ ప్రగతి భవన్ లో కేటీఆర్ గారి సమక్షంలో తిరిగి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పు కోవటం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దొనపూడి రమేష్ బాబు, సమన్వయకర్త ఈగ మల్లేశం, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట హరీష్, అభిలాష్, మాగంటి శివకుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్



**రఘునాథ్‌పల్లి, నవంబర్ 21, మనం న్యూస్ :** రఘునాథ్ పల్లి మండలం పరిధిలోని మధారం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో స్థానిక ప్రజానీకానికి ఆనాడు కాంగ్రెస్ పార్టీ హయాంలో అధికారంలో ఉన్నప్పుడు దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలలో పెద్దపీట వేసినట్లే రానున్న రోజులలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాగానే సంక్షేమ పథకాలకు అమలు చేస్తామని గ్రామ ప్రజానీకానికి తెలియజేసిన లిస్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర. హైదరాబాద్లో సోనియా గాంధీ ప్రకటించిన గ్యారెంటీలు గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రాగానే అమలయ్యే సంక్షేమ పథకాలను, అవిధంగా సోనియమ్మ ప్రకటించిన 6 గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. 1. మహాలక్ష్మి, మహిళలకు ప్రతి నెల రూ.2,500, రూ.500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. 2. రైతు భరోసా ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ.15,000, వ్యవసాయ కూలీలకు రూ.12,000,వరి పంటకు రూ.500 బోనస్.3 గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్.4. ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం రూ.5 లక్షలు,ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం.5. లియువ వికాసం విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషన్ స్కూల్స్.6. చేయూత రూ.4,000 నెలవారీ పింఛను,రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు మండల శ్రీ నాయకులు మహిళా నాయకురాలు యువజన నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు యువజన నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ధర్మారెడ్డి మంచి నాయకుడు.....

**మదటి పేజీ తరువాయి...** కేసీఆర్ ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతికి అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసామని, షాదీముబారక్, మైనారిటీ గురుకులాలు, ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు, ఇమామ్, మౌజన్‌కు గౌరవవేతనం, హజ్ యాత్రికులకు ఏర్పాట్లు, పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణలాంటి అనేక కార్యక్రమాలు మైనారిటీల ప్రగతికి మైలురాయిగా నిలిచాయని, ఎన్నికల్లో ఇచ్చినవేగాక ఇవ్వని హామీలు సైతం అమలు చేస్తూ మైనారిటీ జీవితాల్లో వెలుగు నింపుతున్నదని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మైనారిటీల కోసం ప్రత్యేకంగా 206 గురుకులాలు ఏర్పాటు చేసింది. నిరుపేద మైనారిటీ విద్యార్థులు విదేశాల్లో చదువుకోవడానికి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద ఒక్కో మైనారిటీ విద్యార్థికి రూ.20 లక్షలకు పైగా ఇస్తున్నదని అన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన సింగపురం ఇందిర, తీన్మార్ మల్లన్న



**స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 21, మనం న్యూస్ :** తీన్మార్ మల్లన్నకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మంగళవారం స్టేషన్ ఘన్‌పూర్ లో ఘన స్వాగతం పలికి శాలువా తో సత్కరించారు. అనంతరం బస్టాండ్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది.

## భీమదేవరపల్లి కొప్పూర్ కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



**భీమదేవరపల్లి, నవంబర్ 21, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి కొప్పూర్ విశ్వనాథ కాలనీలలో పొన్నం ప్రభాకర్ గడప గడపకు ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భీమదేవరపల్లి లో భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరిగాయి. గౌడ సంఘం ఆధ్వర్యంలో యువకులు పొన్నంకు ఘన స్వాగతం పలికారు. భీమదేవరపల్లి కి చెందిన పచ్చు నూరి కర్ణాకర్ అతనితో 50 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఉదయం ఎర్రబల్లి, ముస్తాపూర్, ముత్తారం గ్రామాలలో ప్రచారం నిర్వహించగా భారీ ఎత్తున చేరికలు జరిగాయి. భీమదేవరపల్లి గౌడ సంఘానికి చెందిన తాళ్లపల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి కరుణాకర్ (కడ్డీ), ఆధ్వర్యంలో గౌడ సంఘం నాయకులు పొన్నంకు స్వాగతం పలికి పార్టీలో చేరారు.

## భారత చైతన్య యోజన పార్టీ అభ్యర్థి పర్వత సతీష్ కుమార్ ఇంటింటి ప్రచారం



**చేర్యాల, నవంబర్ 21, మనం న్యూస్ :** చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో భారత చైతన్య యోజన పార్టీ అభ్యర్థి పర్వత సతీష్ కుమార్ ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి ఓటరు ను కలిసి భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థిగా గెలిపించగలరని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, నా గెలుపులో పాల్గొని భారత యువజన పార్టీకి మద్దతు తెలియడం జరిగింది

## బలగాన్ని పెంచుకుంటూ మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

**- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..**
**-కాంగ్రెస్ పార్టీకి డిల్లీలో బాస్ లున్నారు కానీ బీఆర్ఎస్ పార్టీకి గల్లీలో బాస్ లున్నారు**



**గీసుగొండ, నవంబర్ 21, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండలం వంచనగిరి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పరకాల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు ఎలా ఉందని, ఇప్పుడు ఎలా ఉందని ఆలోచించాలని, ఎలాంటి దళారులు లేకుండా రైతు పెట్టుబడి సహాయం చేస్తున్న నేత కేసీఆర్ అని, మూడు పంటల రైతు ప్రభుత్వం కావాలో ఆలోచించాలని, రూ 200 పెన్షన్ ఇవ్వలేని కాంగ్రెస్ పార్టీ నేడు తెలంగాణ రాష్ట్రంను ఎలా అభివృద్ధి చేస్తారో ప్రశ్నించాలని అన్నారు. ఆనాడు కరెంట్ కష్టాలతో రైతుల పంట పొలాలు బీటలు పడ్డాయని, ముసలమ్మ లకు రాబోయే రోజుల్లో రూ 5000 చేయబోతున్నామని, సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతి ఆడబిడ్డకు రేషన్ కార్డు ఉన్న ప్రతి అడ బిడ్డకు రూ 3000 ఇస్తామని అన్నారు. టెక్స్‌టైల్ పార్క్ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, భూమి కోల్పోయిన వారికి ఖచ్చితంగా యువతకు ఉద్యోగులు ఇస్తామని తెలిపారు. బలగాన్ని పెంచుకోవాలని చూస్తున్నానని, మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్నాని ఆశీర్వదించండని అన్నారు. గీసుగొండ మండలంలో ఎలాంటి రౌడీ రాజకీయాలు లేవని, ప్రజలు మార్పు కోరుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కే మా మద్దతు నిరుద్యోగ ఉద్యమకారులు



**నర్సంపేట, నవంబర్ 21, మనం న్యూస్ :** కాంగ్రెస్ కే మా మద్దతు అంటూ నిరుద్యోగ ఉద్యమకారుల ఖానాపూర్ మండలం ఫోరం అధ్యక్షుడు నందగిరి రజనీకాంత్ తెలియజేశారు. ఈ సందర్భంగా రజినీకాంత్ మాట్లాడుతూ మండల నిరుద్యోగ ఉద్యమకారులందరూ కాంగ్రెస్ కే మద్దతిస్తున్నామని నర్సంపేట కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలియజేశారు. ఉద్యమ సమయంలో నిరుద్యోగ ఉద్యమకారులను బిఆర్ఎస్ పార్టీ వాడుకొని వారు మాత్రం పదవులు అనుభవిస్తూ అవమానపరిచారని 10 సంవత్సరాలుగా ఉద్యోగం నోటిఫికేషన్లు సకాలంలో ప్రకటించకుండా మోసం చేసిందని ఇచ్చిన నోటిఫికేషన్లు కోర్టు మెట్లు ఎక్కి ప్రశ్నపత్రాల తప్పులతో లీకేజీలతో నిరుద్యోగులను మనోవేదనకు గురిచేసి ఆత్మహత్యలకు కారణమైందని దుయ్యబట్టారు. 10 సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం స్పష్టమైన జాబ్ క్యాలెండర్ నువిడుదల చేయకపోవడం తెలంగాణ ఉద్యమకారుల గురించి ఆశీర్వాద సభలో మాట కూడా మాట్లాడకపోవడం నిరుద్యోగులకు ఉద్యమకారులకు అవమానకరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో స్పష్టమైన జాబ్ క్యాలెండర్ ప్రస్తావించడం ఉద్యమకారుల గురించి ప్రస్తావించడం అర్షనీయమని కొనియాడారు. ఉద్యమకారుల నిరుద్యోగులు తమ సంపూర్ణ మద్దతును కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్రావు, నిరుద్యోగ ఉద్యమకారులు దోనాల కృపాకర్ రెడ్డి, కోడి మల్లేష్, విష్ణు, ఎస్.కె జాఫర్, ప్రభాకర్, నాగుల రమేష్ అడ్వకేట్, రాజేందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటకు తీన్మార్ మల్లన్న



**వర్ధన్నపేట, నవంబర్ 21, మనం న్యూస్ :** టిపిసిసి ప్రచార కమిటీ కన్వీనర్ తెలంగాణ ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న తన ఎన్నికల పర్యటనలో భాగంగా వర్ధన్నపేట కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు గెలుపు కోసమై ప్రచారం చేయుటకు మంగళవారం వర్ధన్నపేటకు రావడం జరిగింది. అశేష జన సమూహంతో మల్లన్న కి స్వాగతం పలుకుతూ మల్లన్న పర్యటనను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు, మల్లన్న అభిమానులు, వర్ధన్నపేట ప్రజలు విజయవంతం చేశారు.

## జోరుగా సాగుతున్న ఆరూరి రమేష్ ప్రచారం



**వర్ధన్నపేట, నవంబర్ 21, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం రామవరం గ్రామంలో సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఆరూరి రమేష్ రోడ్ షో లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు గానీ గ్రామ అభివృద్ధికి చేసిన సంక్షేమ ఫలాలను గ్రామంలో వివరించి గవర్నమెంట్ మళ్ళీ అధికారం లోకి వస్తే చేయబోయే ప్రభుత్వ స్కీమ్ లను ప్రజలకి వివరించి రెండు పర్యాయాలు గెలిపించిన మీరు ఈ సారి కూడా నన్ను దీవించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

## మత్స్య కార్మిక సంఘం జెండా ఆవిష్కరణ

**స్టేషన్ గన్‌పూర్, నవంబర్ 21, మనం న్యూస్ :** రిజర్వాయర్ కట్ట పైన ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జెండాను సంఘం మండల కార్యదర్శి గోనెల వెంకన్న ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మునిగెల వెంకటేశ్వర్లు, కార్యదర్శి గోనెల అనిల్, డైరెక్టర్లు పొన్నం నాగరాజు, గోనెల రాజయ్య, నీల వెంకటాద్రి, మునిగెల రమేష్, నాయకులు గోనెల చందు, మునిగెల కుమారస్వామి, జి రవి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి 10 వేల బహుకరణ



**బచ్చన్నపేట, నవంబర్ 21, మనం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ ఫండ్ కు ఎలక్షన్ ల ఖర్చులకు 10 వేల రూపాయలను అందించారు. మండల కేంద్రానికి చెందిన జిల్లా రాజయ్య మంగళవారం జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇంటింటా ప్రచారంలో భాగంగా బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఐవియేఫ్ జిల్లా ప్రసిడెంట్ జిల్లా సందీప్ కుమార్ ఇంటిని దర్శించగా బిఆర్ఎస్ మీద వున్న అభిమానంతో రాజేశ్వర్ రెడ్డికి తన తండ్రి జిల్లా రాజయ్య చేతుల మీదగా ప్రచార ఖర్చుల కోసం 10 వేలు అందించి అభిమాన్ని చాటుకున్నారు.

## వివేక్ వెంకటస్వామిపై ఐటిఈడి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

### - మాల జేపీసీ కన్వీనర్ పీక కిరణ్



**కాటారం, నవంబర్ 21, మనం న్యూస్ :** దళిత పారిశ్రామిక వేత్త కాంగ్రెస్ పార్టీ చెన్నూరు నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఇండ్ల పై ఐటి ఈడి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఉత్తర తెలంగాణ మాల జేపీసీ కన్వీనర్ పీక కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన కాటారంలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ బిజెపి బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఓడిపోతామని ఓటమిని జీర్ణించుకోలేక దళిత పారిశ్రామిక వేత్త డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఇండ్ల పై వారి ముఖ్య అనుచరుల ఇళ్లపై ఏకకాలం లో ఐటి దాడులను చేయించడం శోచనీయం అని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రభుత్వం ఇలాంటి పనికి మాలిన చర్యలకు పాల్పడితే దళిత బహుజన సమాజం చూస్తూ ఊరుకోం అని రాష్ట్ర వ్యాప్తంగా ఐక్య ఉద్యమాలు చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్రి శివరాజు, దాసరి రమేష్, వావిళ్ళ రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాల్లో గండ్ర రమణారెడ్డి ప్రజా ఆశీర్వాద యాత్ర



**మొగుళ్లపల్లి, నవంబర్ 21, మనం న్యూస్ :** ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా మొగుళ్ళపల్లి మండలంలోని ఆకినపల్లి, ఇప్పలపల్లి, పోతుగల్లు, బద్దంపల్లి, కొరికి శాల, గణేష్ పల్లి, పెద్ద కోమటిపల్లి, పర్లపల్లి, మొగుళ్ళపల్లి గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొంటారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, మాజీ సర్పంచులు, ఆయా గ్రామాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని తిరుపతిరావు తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ పథకాలు చిట్టచివరి వారికి చేరేల చేస్తా

**వర్ధన్నపేట, నవంబర్ 21, మనం న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా వర్ధన్నపేట నియోకవర్గ పర్వతగిరీ మండలంలో మండల అధ్యక్షులు జటోత్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇంటింటి ప్రచారంలో వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పర్వతగిరి మండల వడ్లకొండ, రోళ్లకల్, చెరుకొమ్ము తండా, ముంజాలకుంట తండా, గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట స్థానిక బిడ్డగా మరొకసారి మీముందుకు వస్తున్నానని, భారతీయ జనతా పార్టీ మ్యానిఫెస్టోలో



వర్ధన్నపేట నియోజకవర్గానికి పెద్దపీట వేస్తానని, ఇల్లు కట్టుకునే వారికి ఇల్లు, అడుగు స్థలం ఉంటే 5 లక్షల రూపాయలు అందిస్తామని, రైతులు వాడే ఎరువులపై సబ్సిడీ పండించిన వరి ధాన్యానికి 3100 రూపాయలు కనీస మద్దతు ధర ఇస్తుందని యువకులకు, మహిళలకు అన్ని వర్గాల వారికి అనుకూలంగా ఉండే విధంగా బిజెపి మానిఫెస్టో రూపొందించబడింది. కేంద్రంలో అమలవుతున్న పథకాలు రాష్ట్రంలో సంపూర్ణంగా అమలవ్వలంటే భారతీయ జనతా పార్టీ జెండా రాష్ట్రంలో మన నియోజకవర్గంలో ఎగురవేయలని అందుకు కమలం పువ్వు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుదికాల శ్రీధర్, అభ్యర్థి ఇంచార్జీ, రాష్ట్ర కిసాన్ మొర్చా ఉపాధ్యక్షులు మాల్లాడి తిరుపతి రెడ్డి, రాష్ట్ర ఎస్టీ మొర్చా కార్యవర్గ సభ్యులు వినోద్, మహేష్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్‌కు ముగ్గురు తానే దారులు





**-తానే అంటే తందానా అంటారు**
**-200 కోట్లు ఖర్చు చేసి నాపై ఎమ్మెల్సీగా గెలిచాడు పల్లా రాజేశ్వర్ రెడ్డి**
**-ఇందిర 30 వేల మెజార్టీతో గెలుస్తుంది**
**కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మల్లన్న**

**స్టేషన్ఘన్పూర్, నవంబర్ 21, మనం న్యూస్ :** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పండిన ఎంతమంది సన్నాసులు వచ్చి మాట్లాడిన కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర 30 వేల మెజార్టీతో గెలుస్తుందని మల్లన్న టీం ఎప్పుడో ఈ నియోజకవర్గంలో సర్వే నిర్వహించామని ఆ సర్వేలో తేలింది ఇందిర గెలిపియ్యనని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ తీన్మార్ మల్లన్న అన్నారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలోని శివాజీ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ ఇంద్ర ప్రచారంలో భాగంగా ఆయన పాల్గొన్నారు. గన్పూర్ బస్టాండ్ నుండి శివాజీ సెంటర్ వరకు రెడీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ పని అయిపోయిందని ఇక్కడ ముగ్గురు తానేదారులు ఆయన పక్కన ఉన్నారని కడియం శ్రీహరి ఎర్రబెల్లి దయాకర్ రావు పల్లా రాజేశ్వర్ రెడ్డి లు తానే అంటే వారు తందానా అంటారని నాపైన గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో 200 కోట్లు ఖర్చు చేసి ఎమ్మెల్సీగా గెలుపొందాడని ఎమ్మెల్సీగా గెలుపొందిన ఆయన ఏమి చేశాడో యువతకు తెలుసునని తీవ్రంగా విమర్శించారు. నిన్ననే ఇక్కడ సభ భారత రాష్ట్ర సమితి వారు నిర్వహించారు. అయితే ఆ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన చంద్రశేఖర రావు అనే సన్నాసి వచ్చి అనేక వాగ్దానాలు చేశారు. అయితే ఆ వాగ్దానాలు అమలైతాయని విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన కడియం శ్రీహరి డిగ్రీ కళాశాలను కూడా తేలేకపోయాడని వంద పడకల ఆసుపత్రి, లెదర్ పార్కు ఇప్పటివరకు సరి చేయని ఈయనే ఈసారి గెలిపిస్తే నేను బాగు చేస్తానని ఈయన అనడం ఆయన దానికి ఇది చిన్న పనే అనడం విడ్డూరంగా ఉందంటూ హేళన చేశారు. కురుమలకు గొర్లిస్తానని యువతకు ఉద్యోగాలు ఇస్తానని డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని దళితులకు మూడెకరాల భూమి ఇలా అనేక వాగ్దానాలు చేసిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఒక్కొక్కరి నెత్తి మీద 1,50,000 భారం మాత్రం వేశాడని ఆయన అన్నారు. తప్పకుండా స్టేషన్ఘన్పూర్ నియోజక వర్గంలో ఇందిర ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ నియోజకవర్గంలో ఓడిపోతామనే భయంతోటి కడియం శ్రీహరి నక్కజిత్తులు వేస్తున్నాడని ఈ జిత్తులు పనికి రానివని తప్పకుండా ఈ నియోజక వర్గంలో నన్ను గెలిపించాలని ఇదివరకు ఈ నియోజకవర్గంలో మగవారు ఎన్నోసార్లు గెలిచారని ఈసారి కాంగ్రెస్ పార్టీ నాకు మహిళకు అవకాశం ఇచ్చారని తప్పకుండా మహిళలు పెద్ద ఎత్తున నాకు ఓట్లు వేయాలని అన్నలు, తమ్ముళ్లు అక్కలు, చెల్లెలు అందరూ ఒక ఆడపడుచు లాగా నన్ను ఆదరించాలని స్టేషన్ ఘన్పూర్ లో జెండాను ఎగురవేయాలని ఆమె కోరారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకు వెళ్లాలంటే తప్పకుండా కార్యకర్తలు ప్రశ్నించే పని చేయాలని ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఘనవిజయంతో గెలిపించాలని ఆమె కోరారు. అనంతరం తీన్మార్ మల్లన్న ఘనంగా సన్మానం చేశారు. ఈ సభలో జనగామ జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి, జడ్పిటిసి మారపాక రవి, మాజీ ఎంపీపీ కట్ట మనోజ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సిరీస్ రెడ్డి, ఎంపీటీసీ దయాకర్, వెంకటేశ్వర రెడ్డి, నాగన్న, కోరుకొప్పుల మహేందర్, నీల వెంకటేశ్వర్లు. మల్లేశం, కృష్ణమూర్తి, ఎంపీపీ వరలక్ష్మి, చెవుల యాదగిరి, సింగపురం వెంకటయ్య, చింత ఎల్లయ్య లతోపాటు గన్పూర్ శివునిపల్లి గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకులు, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# బచ్చన్నపేటను సుందర నగరంగా తీర్చిదిద్దుతా





## -తెలంగాణలో మూడోసారి బీఆర్ఎస్ దే విజయం పల్లా రాజేశ్వర్ రెడ్డి

**బచ్చన్నపేట, నవంబర్ 21 మనం న్యూస్ :** నన్ను గెలిపిస్తే బచ్చన్నపేట ను సుందర నగరంగా తీర్చి దిద్దుతానని జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం బచ్చన్నపేట పేట, గోపాల్ నగర్, ఆలింపురం, వి ఎస్ఆర్ నగర్, కట్కూర్, బండనాగారం గ్రామాల ఇంటింటా ప్రచారంలో బాగంగా రాజేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా ముచ్చటగా మూడోసారి గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే నని పేద ప్రజలకు అండగా గులాబీ జెండా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుతం ఈ ఎన్నికల్లో గుజరాత్ నుంచి అమిత్ షా ఢిల్లీ నుంచి రాహుల్ గాంధీ, అమెరికా నుంచి ప్రియాంక గాంధీ, దొంగ నోట్ల దొంగ రేవంత్ రెడ్డి ఎందరు వచ్చి ఈ ప్రాంతంలో ప్రచారం చేసినా గెలిచేది బిఆర్ఎస్ యే నని తెలంగాణ రియల్ హీరో సీఎం కేసీఆర్ అని జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏ ప్రాంతానికి వెళ్లినా అన్ని వర్గాల ప్రజలు ఎదురొచ్చి ఘన స్వాగతం పలుకు తున్నారు. ప్రచారంలో పల్లా మహిళల కోలాటాలు, కళాకారులతో ఆడుతూ కార్యకర్తలను ఉత్తేజ పరిచారు. కాంగ్రెసోళ్ళ కల్లబొల్లి మాటలు నమ్మవద్దని, 24 గంటల కరెంటు కావాల్నా, మూడ గంటల కరెంటు కావాల్నా ప్రజలారా ఒక్కసారి మిరే ఆలోచించాలన్నారు. ఎన్నికల సమయంలో కనబడుతున్న కాంగ్రెస్ నాయకులు కథలు చెబితే నమ్మవద్దని నమ్మితే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అసత్యపు వాగ్దానాలు బీఆర్ఎస్ పై అసత్యపు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పట్ల ప్రజలకు నమ్మకం విశ్వాసం లేదని అన్నారు. కాంగ్రెస్ వైఫల్య హామీలు ప్రజలు విశ్వసించలేరని అన్నారు. రేవంత్ రెడ్డి దొంగ నోట్లతో దొరికిన దొంగ టిక్కెట్లు అమ్ముకున్నాడని రేవంత్ రెడ్డి డ్రామాలు కాంగ్రెస్ కల్లబొల్లి ఏడుపులు ఎవరు నమ్మరని అన్నారు. 9 ఏళ్ల కెసిఆర్ పాలనలో అభివృద్ధి సంక్షేమంతో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్‌దేనని అన్నారు. రోజురోజుకు ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందని కేసిఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలే విజయ తీరాలకు ప్రజలు ముందుకు తీసుకుపోతారని అన్నారు. అందుకోసమే ఈ రెండు రోజుల సమయం లోనే బచ్చన్నపేట మండలంలో జనగామ పట్టణంలో వివిధ పార్టీల నుండి 2000 పైగా కార్యకర్తలు చేరారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఊసరవెల్లి రంగులు మార్చే విధంగా రోజుకో పార్టీ లు మార్చే కొమ్మూరి ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో అర్థంకాని అయోమయ పరిస్థితి ఆయనదని అలాంటి ఆయనకు ఓటు వేసి మోసపోకూడదని, వేస్తే శూన్యం తప్ప ఏది ఉండదన్నారు. బచ్చన్నపేట అతిథి గృహం ఎకరం జాగాలో సుందరంగా అతిథి గృహం ఏర్పాటుచేయడం, ఓపెన్ జిమ్, కళ్యాణమండపం, చౌరస్తాకు ఎటు రెండు కిలోమీటర్లు హైమాక్స్ లైట్లు, ఏర్పాటు , కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలు గెలిచిన ఏడాదిలోపే అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్శితులై కాంగ్రెస్, బీజేపీ నాయకులు, యువకులు భారీగా చేరుతున్నారు. ఎన్నికలు మొత్తం ఏకపక్షంగా పోతుందని, ప్రజలందరూ కేసిఆర్ ఇంతకు ముందు చేసిన అనేక విషయాలు ప్రస్తవిస్తున్నారు. మ్యానిఫెస్టో పట్ల అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన పథకాలు ఇతర రాష్టాల్లో అమలు చేయలేదని, కాబట్టే వాళ్ళ మీద ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు. ఇంతకు ముందు రూ.2 వందలు ఉన్న పింఛన్ రూ.2 వేలకు సీఎం కెసిఆర్ చేశాడని, అలాంటి పింఛన్ ను కేసీఆర్ రూ. 5 వేలు పెంచబోతున్నారని అన్నారు. సౌభాగ్య లక్ష్మి పథకం కింద 18 ఏళ్లు నిండిన వారందరికీ రూ.3 వేల పింఛన్ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. వచ్చే నెల నుంచి రూ.4 వందలకే గ్యాస్ బండ వస్తుందని. ఇలా పింఛన్, గ్యాస్, సన్నబియ్యం అన్నీ సీఎం కేసీఆర్ సారే ఇస్తున్నారు. ఇయ్యాల ఇక్కడున్న దళితులు, అన్నదాతలు, పేద ఆర్థికాభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారనీ పేర్కొన్నారు. ఇవ్వాల కాంగ్రెస్ చేసే అసత్య ప్రచారంను ప్రజలందరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే రాజయ్య, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రమణారెడ్డి , ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు, నాయకులు బోడిగం చంద్రారెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, ముక్కెర తిరుపతిరెడ్డి, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, కొండి వెంకట్ రెడ్డి, మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి, సిద్ధిరాం రెడ్డి, ఈదులకంటి ప్రతాపరెడ్డి, షబ్బీర్ అహ్మద్, నరేందర్, ఉపేందర్ రెడ్డి, బాలరాజు, లక్ష్మణ్, సాగర్ గౌడ్, అజీమ్, మద్దికుంట రాధారెడ్డి, పిన్నింటి కావ్య రెడ్డి, ఖలీల బేగం ఆజామ్, పర్వతం మధు ప్రసాద్, గుర్రపు నరేష్, నరేడ్ల బాల్ రెడ్డి, అంబదాస్, నరసింహులు, కోనేటి స్వామి, చవాన్ నరేష్, కాలియా చిట్టిబాబు, ముసిని సునీత రాజు గౌడ్, శ్రీనివాస్, శ్రీశైలం, శివరాత్రి కవిత రాజనర్సిములు, బుస రాజు రవి, మహిళలు బూత్ కమిటీ నాయకులు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

# బిసి కుల సంఘాల శంఖారావం బహుజన బిడ్డ మాదన్నకే మద్దతు



**కాటారం, నవంబర్ 21, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో బిసి బిడ్డ పుట్ట మధూకర్ ను మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే గా భారీ మెజారిటీతో గెలిపించుకుందామని మంగళవారం కాటారం డివిజన్ బిసి నాయకులు ప్రజలను కోరారు. ఎన్నికలు వచ్చిన ప్రతి సందర్భంలో సంఖ్యాపరంగా మెజార్టీగా ఉన్న బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాలను కేవలం ఓటర్ యంత్రాలుగా భావిస్తున్న అగ్ర వర్ణ నాయకులకు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పేందుకు కాటారం డివిజన్ లోని అన్ని కుల సంఘాలు పుట్ట మధన్న కు మద్దతు తెలుపుతూ ఐక్యత రాగం వినిపించాయి. కాటారం సర్పంచ్ తోట రాధమ్మ,ఎంపిటిసి తోట జనార్ధన్ అధ్యక్షతన కాటారం డివిజన్ బిసి జేఏసి ఆధ్వర్యంలో జరిగిన విలేకర్ల సమావేశంలో బీసీలందరూ రాజ్యాధికారమే జీవితాశయంగా పనిచేయాలని ఓటు ద్వారానే ఇది సాధ్యమని, ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని మంథని నియోజకవర్గ అభ్యర్థి పుట్ట మధు ను గెలిపించుకోవాలని బహుజనసేవ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు వాసుకే యాదవ్, బిసి జిల్లా సంఘాల బాధ్యులు నల్లబెల్లి శంకర్,విజ్జగిరి సమ్మయ్య, కాటారం డివిజన్ బీసీ జేఏసి కన్వీనర్ నిడిగొండ మైనర్ బాబు, ఆర్గనైజర్ స్వామి యాదవ్, డివిజన్ బీసీ సీనియర్ నాయకులు డబ్బేట రాజేష్ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని బీసీ కుల సంఘాల మద్ధతుతోనే బహుజన నాయకుడు పుట్ట మధన్న గెలుపు సాధ్యమని కాటారం కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలతో అలంకరించి బీసీ వాదాన్ని వినిపించారు. డివిజన్ లోని బహుజన బీసీ కుల సంఘాల నాయకులు వంగల జనార్ధన్, ఆత్కూరి బాలరాజ్, తోట వెంకటేశ్వర్లు, నిడిగొండ చెన్నకేశవ్, గట్ల రవి, కాటారపు రాజమౌళి, చంద శ్రీనివాస్, గడ్డం చంద్రయ్య, కోటేష్, నర్సయ్య, రాజబాపు, అమృత సంతోష్, ముక్కెర పున్నం, అరికెల రాంబాబు, బద్రపు సమ్మయ్య, బ్రహ్మాచారి, రాంబాబు, చంద్రశేఖర్, రవి, రాజ్ కుమార్, ప్రసాద్, చల్ల కుమార స్వామి, చంటి మల్లేష్, నూకల రాజ్, వేల్పుల రమేశ్, చకినాల రాజయ్య, కుల సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించిన భవానీ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 21, మనం న్యూస్ :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల్ మండలం చిత్తపూర్ గ్రామంలో మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను వివరిస్తూ మహిళలకు ప్రాముఖ్యతను ఇచ్చే మహాలక్ష్మి పథకంలో భాగమైన ఉచిత బస్ ప్రయాణం గురించి టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ – మరికంటి భవానీ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి వివరించారు.

# రఘునాథపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం చేసిన సింగపురం ఇందిర



**రఘునాథపల్లి, నవంబర్ 21, మనం న్యూస్ :** రఘునాథపల్లి మండల లోని అశ్వరావుపల్లి గ్రామ పరిధిలోని వీరారెడ్డి తండ, కోమల్ల గ్రామ పరిధి చింతలగూడెం లోనీ ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర కలిసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల అధ్యక్షుడు, ఎంపీపీ స్థానిక ఎంపిటిసిలు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉష దయాకర్ రావు




**పాలకుర్తి, నవంబరు 21, మనం న్యూస్ :** మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జీడి సంజయ్ దంపతుల కుమార్తె వేదశ్రీ మొదటి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని మంగళ్య ఫంక్షన్ హాల్లో మంగళవారం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు పాల్గొని వేదశ్రీని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వీరమనేని యాకాంతరావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బీరన్న గుడి నిర్మాణ స్థల సేకరణకు

# 1లక్ష 116 రూపాయల విరాళం అందజేసిన ఎర్రబెల్లి బ్రదర్స్

**- ఎర్రబెల్లి బ్రదర్స్ కు కృతజ్ఞతలు తెలిపిన గొల్ల, కురుమ సంఘం నాయకులు**



**మొగుళ్ళపల్లి, నవంబర్ 21, మనం న్యూస్ :** గొల్ల, కురుమ కులస్తులు తమ ఆరాధ్య దైవంగా భావించే బీరన్న గుడి నిర్మాణంతో పాటు స్థల సేకరణకు ఎర్రబెల్లి బ్రదర్స్ 1 లక్ష 116 రూపాయల విరాళాన్ని అందజేశారు. తెలంగాణ ఉద్యమ నేత ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, అంజన సిమెంట్ ఐరన్ హార్డ్వేర్ ఎలక్ట్రిషన్ షాప్ యజమాని ఎర్రబెల్లి కోటేశ్వర్ రావుల సోదరుడు ఎర్రబెల్లి జనార్దన్ రావు గత సంవత్సరం కిందట మరణించాడు. కాగా ఆయన సతీమణి భారతి, సోదరులు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, ఎర్రబెల్లి కోటేశ్వర్ రావు లు మంగళవారం గొల్ల, కురుమ సంఘం నాయకుల కోరిక మేరకు బీరన్న గుడి నిర్మాణంతో పాటు స్థల సేకరణకు గాను 1 లక్ష 116 రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి బ్రదర్స్ మాట్లాడారు. బీరన్న గుడి నిర్మాణంతో గొల్ల, కురుమలంతా ఏకమై బీరన్న దీవెనలతో ఆశీర్వాదంతో ప్రతి యేటా బీరన్న బోనాలు చేయడం ద్వారా గ్రామస్తులంతా సుభిక్షంగా పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో పిల్లాపాపలతో కలకాలం వర్ధిల్లుతారని తెలిపారు. బీరన్న దేవుని కృపాకటాక్షములు గొల్ల, కురుమలకు ఉండాలని వేడుకుంటున్నట్లు తెలిపారు. గుడి నిర్మాణంతో పాటు స్థల సేకరణకు విరాళం అడగగానే 1 లక్ష 116 రూపాయల విరాళాన్ని అందజేసిన ఎర్రబెల్లి బ్రదర్స్ కు గొల్ల, కురుమ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్ల, కురుమ సంఘం నాయకులు ఆకుల వీరన్న, యాదండ్ల మొండయ్య, భాషిక కుమారస్వామి, బోయిని రవి, రాస ఐలయ్య, బోయిని తిరుపతి, బండారి మల్లేశం, బోయిని కుమారస్వామి, కొడారి శ్రీనివాస్, కూకట్ల రవి, కొడారి రవి, సాయిలు, కుమారస్వామి, ఉడుత కుమారస్వామి, కొడారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల ఐక్యతను చాటాల్సిన అవసరం ఉంది

**చైర్మన్ బూర్ల శంకర్**



**స్టేషన్ ఘనపూర్, నవంబర్ 21, మనం న్యూస్ :** ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం శివునిపల్లి ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు, తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన రాష్ట్ర నాయకులు గోరంట్ల యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శివునిపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘ చైర్మన్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘ జనగామ జిల్లా డైరెక్టర్ భూర్ల శంకర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ముదిరాజ్ జెండాను ఆవిష్కరించి, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014 వ సంవత్సరంలో గౌరవ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, వారి ఆధ్వర్యంలో ముదిరాజ్ జాతి సమగ్ర అభివృద్ధి కొరకు ఎన్నో రకాల కార్యక్రమాలను కొనసాగించడం జరుగుతుందని, వారి యొక్క సలహాలు సూచనలు మేరకు ముదిరాజ్ జాతి అభివృద్ధి కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీలి విప్లవం మత్స్యకారులకు జీవిత బీమా, ద్విచక్ర వాహనాల పంపిణీ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక ముదిరాజ్ మత్స్యకారులకు సొసైటీలల్లో సభ్యత్వాలు ముదిరాజ్ మహిళా సోదరిలకు సొసైటీలను ఏర్పాటు చేయడం వారి కొరకు ఫిష్ మార్కెట్లను ఏర్పాటు చేయడం తదితర కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేయడం జరుగుతుందని కావునా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ఆదేశానుసారం ముదిరాజులకు సముచిత స్థానాన్ని కల్పించిన వారిని ఈ ఎన్నికల్లో గెలిపించుకోవలని కోరారు. ఈ కార్యక్రమంలో శివుని పల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యదర్శి చెన్నూరు వెంకటేశ్వర్లు, ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు పిట్టల అనిల్, కోశాధికారి భూర్ల రాజశేఖర్, సభ్యులు రమేష్, నాగరాజ్, తిరుపతి ముదిరాజ్ కుల సంఘ నాయకులు వెయ్యి సోమయ్య, పిట్టల శ్రీనివాస్, బూర్ల శ్రీనివాస్, భూర్ల కుమార్, చెన్నూరి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వంటా వార్పు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**నాయిని రాజేందర్ రెడ్డి**

**హనుమకొండ, నవంబర్ 21, మనం న్యూస్ :** నేడు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే దశాబ్ది దగా నిరసన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వంటవార్పు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నాయిని రాజేందర్ రెడ్డి కోరారు. టిపిసిసి ఆదేశాల మేరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వ నిధులు వెచ్చిస్తూ పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. దశాబ్ది ఉత్సవాలను బిఆర్ఎస్ సొంత వ్యవహారంలా నిర్వహిస్తూ ప్రభుత్వ ఖర్చులను దుర్వినియోగం చేస్తోందని, ప్రభుత్వం చేస్తున్నఈ కార్యక్రమాలను నిరసిస్తూ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు దశాబ్ది దగా పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది. అందులో భాగంగా నేటి ఉదయం 10 గంటల నుండి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం, అశోక జంక్షన్ (కాంగ్రెస్ పార్టీ కూడలి) వద్ద వంటవార్పు కార్యక్రమం అనంతరం ర్యాలీగా వెళ్లి సిఎం. కే.సి.ఆర్ హామీ ఇచ్చి అమలు చేయని ప్రధానమైన పది హామీలను గుర్తు చేస్తూ హనుమకొండ ఆర్డిఓ కి వినతిపత్రం సమర్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణా ఉద్యమకారులు, కవులు కళాకారులు, విద్యావంతులు, అడ్వకేట్స్, డాక్టర్లు, మేధావులు, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు, నిరుద్యోగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పోరాడే రాజకీయ పార్టీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొని కార్యక్రమాని విజయవంతం చేయగలరని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు



**నల్లబెల్లి, నవంబర్ 21, మనం న్యూస్ :** నల్లబెల్లి మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో చేరినారు. ఇందులో భాగంగా లెంకాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈరబోయిన రమేష్, అనుముల శ్రీనివాస్, ఇమ్మడి రవి, సింగిరెడ్డి రాజు, ఉపాస చందర్, గుండె రమేష్, మామిండ్ల సారయ్య, మామిండ్ల రాజు, బోయిని పెద్ద వీరయ్య, ఈరబోయిన కుమారస్వామి దాదాపు 20 మంది తో పాటు బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గాదం రాజుకు పార్టీ కండువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని పెద్ది సుదర్శన్ రెడ్డి ఒక్కసారి ఎమ్మెల్యే అయితేనే నర్సంపేట ని ఇంతగా అభివృద్ధి చేశాడు. మళ్లీ మళ్లీ పెద్ది సుదర్శన్ రెడ్డి నే ఎమ్మెల్యేగా చూడాలనేదే మా లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తపెల్లి అశోక్, ఉపాధ్యక్షులు బోయిని పోషాలు, పప్పు రేణు కుమార్, గన్నెబోయిన చేరాలు, గడ్డమీది రత్నాకర్, యూత్ నాయకులు నాన బోయిన కిరణ్, యాదండ్ల కుమారస్వామి, మామిళ్ళపల్లి రాజు, యాదండ్ల గణేష్, కస్తూరి రవీందర్, తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన రజక సంఘం, వడ్డెర సంఘం నాయకులు



**పాలకుర్తి, నవంబరు 21, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని రజక సంఘం మండల అధ్యక్షులు చిట్యాల సమ్మయ్య, ఆధ్వర్యంలో 30 కుటుంబాలు, వడ్డెర సంఘం మండల నాయకులు బొమ్మిశెట్టి ఎల్లేష్ మాజీ వార్డు సభ్యులు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు మంగళవారం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి యశస్విని రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యం అవుతుందని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో పేద వర్గాలు అభివృద్ధి చెందుతారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుతున్నారని, పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ఉపసర్పంచ్ తరాల చంద్రబాబు, చిట్యాల ఎల్లయ్య, రజక సంఘం నాయకులు వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పులలో విస్తృత ప్రచారం చేపట్టిన యశస్విని రెడ్డి



**దేవరుప్పుల, నవంబర్ 21, మనం న్యూస్ :** దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో ఝాన్సీ యశస్విని రెడ్డి గారి గెలుపు కోసం విస్తృత ప్రచారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బ్లాక్ మహిళ అధ్యక్షురాలు తార దేవరుప్పుల మండల అధ్యక్షురాలు మాలతి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం నాయకుడికి కేక్ కట్ చేసిన పల్లా



**బచ్చన్నపేట, నవంబర్ 21, మనం న్యూస్ :** మంగళవారం జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రచార నిమిత్తంలో భాగంగా బచ్చన్నపేట కు వచ్చిన సందర్భంగా బచ్చన్నపేట మండల వడ్డెర సంఘం అధ్యక్షులు శివరాత్రి రాజు జన్మదిన విషయం తెలవగా, శ్రీనిధి గార్డెన్లో కేక్ తెప్పించి కార్యకర్తలతో కలిసి కట్ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నాకు ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలుపడమే గాకుండా కేక్ కట్ చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు బందు సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, చల్లా శ్రీనివాస్ రెడ్డి, గుర్రపు బాలరాజు, సతీష్, ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిన్నింగ్ మిల్ లో ఐటీ సొదలు



**రఘునాథపల్లి, నవంబర్ 21, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని సిరి కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీస్ లో ఐటీ దాడులు నిర్వహించారు. మంగళవారం ఉదయం 8.30 గంటలకు ఐటీ అధికారులు మూడు వాహనాల్లో భారీ బందోబస్తు మధ్య కాటన్ ఇండస్ట్రీస్లో ప్రవేశించారు. ఆ సమయంలో మిల్లులో పనిచేస్తున్న సూపర్వైజర్ ముఖేష్, ఇతర సిబ్బంది నుంచి సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని ముమ్మరంగా సోదాలు నిర్వహిస్తున్నారు. సిరి కాటన్ మిల్లు లోకి ప్రవేశించిన అధికారులు ప్రధాన గేటుకు లాక్ చేసి బయట నుంచి కొత్తవారు లోనికి రాకుండా లోపల ఉన్నవారు బయటికి వెళ్లకుండా చర్యలు కట్టుదిట్టం చేశారు. మిల్లు యజమాని సునీల్ తదితరులు ఎవరు అందుబాటులో లేరు. ఐటీ అధికారుల వెంట సిఆర్పిఎఫ్ బలగాలు కూడా పెద్ద ఎత్తున ఉన్నాయి. ఈ కాటన్ మిల్లు యజమానులు నర్సంపేటకు చెందిన వారు కాగా ఇటీవలే రఘునాథపల్లి లో ఈ జిల్లింగ్ మిల్లును ఏర్పాటు చేశారు. పన్ను ఎగవేత విషయంలో వ్యాపారులు ఫిర్యాదు చేయడంతో ఈ మిల్లు పై దాడులు కొనసాగుతున్నట్లు భావిస్తున్నారు. పూర్తి వివరాలు అధికారులు వెల్లడించాల్సి ఉంది.

## కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం



**భీమరం, నవంబర్ 21, మనం న్యూస్ :** గ్రేటర్ పరిధిలోని 55 వ డివిజన్ భీమరం లో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగాల ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో 49, 50 బూత్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీ పథకాలను ఓటర్లకు వివరిస్తూ ఓట్లు అడిగారు. అనంతరం సంగాల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ వర్ధన్నపేట కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు ను అత్యంత భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ ప్రచారం లో సీనియర్ నాయకులు సారంగపాణి, 55 వ డివిజన్ అధ్యక్షుడు సంగాల ప్రేమ్ కుమార్, బుర శ్రీకాంత్, పరమేష్, సంగాల సుమన్, చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కర్ణాటక తరహా

# తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తాం

**-6 గ్యారంటీ పథకాల్లో స్త్రీ సంక్షేమానికి పెద్దపీట**

**-పొన్నం ప్రచార కార్యక్రమంలో కర్ణాటక మంత్రి నాగేంద్ర**



**భీమదేవరపల్లి, నవంబర్ 21, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కర్ణాటక రాష్ట్ర తరహాలో తెలంగాణలో సైతం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని కర్ణాటక యూత్ ఎంపవర్మెంట్ , స్పోర్ట్స్ అండ్ ఎస్టీ వెల్ఫేర్ మంత్రి బి. నాగేంద్ర అన్నారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మంగళవారం భీమదేవరపల్లి మండలంలో ప్రచారం నిర్వహించారు. కొత్తపల్లి లో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నాగేంద్ర మాట్లాడుతూ కర్ణాటక లో ఎన్నికల సమయం లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారం లోకి రాగానే నెరవేర్చమని, ఇక్కడ కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే వెంటనే ఆరు గ్యారెంటిల్ అమలు చేస్తామని మంత్రి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల్లో స్త్రీల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని అన్నారు. పాపులర్ లీడర్ అయిన మాజీ ఎంపీ పున్నమి ప్రభాకర్ ను హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాడని మంత్రి అన్నారు. పొన్నం ప్రచార కార్యక్రమంలో మంత్రి తో పాటుగా ఏఐసిసి సెక్రెటరీ క్రిస్టోఫర్ తిలక్, అసెంబ్లీ ఇంచార్జి గోపీనాథ్ ఫలనీ అప్పన్, పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, భీమదేవరపల్లి మండల అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, సిపిఐ జిల్లా అధ్యక్షులు కర్రె బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి ఆదరి శ్రీనివాస్, కొత్తపల్లి సర్పంచ్ మధు సూదన్ రెడ్డి, నాయకులు మాజీ ఎంపిపి అశోక్ ముఖర్జీ, మాజీ మండలాధ్యక్షులు లక్ష్మా రెడ్డి, మాజీ సర్పంచ్ మంగ రామచంద్రం, కొలుగూరి రాజు, ఆదరి రవి, కోలుగూరి రాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, రిటైర్డ్ డిఎస్పి రాజిరెడ్డి, గజ్జి వీరయ్య, సుభాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా బీఆర్ఎస్‌లోకి చేరికలు

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నాగుర్ల**



**మొగుళ్ళపల్లి, నవంబర్ 21, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మేదరమట్ల గ్రామానికి చెందిన పలువురు బిజెపి, కాంగ్రెస్ నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి గ్రామ సర్పంచ్ కొనుకటి అరవింద్ రెడ్డి నాయకత్వంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్‌రావు నవత వెంకన్న కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగుర్ల మాట్లాడుతూ రాష్ట్రంలో సుస్థిరమైన పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ లోకి రావడం శుభ పరిణామం అన్నారు. కాంగ్రెస్, బిజెపి నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో పెండ్లి భూపతి, కొనుకటి ప్రవీణ్, నారగోని సతీష్, మంద మధు తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఏఎంసీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు చదువు అన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడమే ప్రధాన లక్ష్యం

**- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**




**వరంగల్, నవంబర్ 21, మనం న్యూస్ :** ఎలాంటి సంఘటన జరగకుండా ఎన్నికలను సజావు నిర్వహించడమే మన ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల బందోబస్తు విధులకై వచ్చిన కేంద్ర సాయుధ పారా మిలిటరీ పోలీసు అధికారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో మంగళవారం పోలీస్ క ౦షనరేట్ కార్యాలయములో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ముందుగా వరంగల్ చారిత్రాత్మక చరిత్రతో పాటు ఇక్కడి ప్రజల జీవన విధానంతో పాటు, ఇక్కడి భౌగోళిక అంశాలపై పోలీస్ కమిషనర్ కేంద్ర సాయుధ పారా మిలిటరీ పోలీసు అధికారులకు తెలియజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశాభివృద్ధి జరగాలంటే ఎన్నికల నిర్వహణ తప్పనిసరిగా వుండాలి. ఈ ప్రజాస్వామ్యంలో ఎన్నికలను పూర్తిగా విజయవంతంగా నిర్వహించడంపై మనందరి పై బాధ్యత వుందని ముఖ్యంగా ఎన్నికల తేది మరింత సమీపిస్తున్న వేళ సాయుధ బలగాలు ఇరువైనాలుగు గంటలు అప్రమత్తంగా విధులు నిర్వహించాల్సి వుంటుందని ముఖ్యంగా ఓటర్లు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించేందుకు అవసరమైన వాతవరణంపై ఏర్పాటు చేయడంతో పాటు వారిలో మనోధైర్యాన్ని కలిగించాల్సిన బాధ్యత మనపై వుందని. గతంలో ఇక్కడ నక్సల్స్ కార్యకలాపాలు అధికంగా నిర్వహింబడ్డాయని, ఇది దృష్టిలో వుంచుకోని భద్రత సిబ్బంది అప్రత్తంగా వుంటూ తమకు అప్పగించి విధులు నిర్వహించాలని, రానున్న రోజుల్లో మరిన్ని కేంద్ర బలగాలు రానున్నాయని అలాగే మీరు మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకుగాను స్థానిక పోలీసులు, ప్రజల సహకారం వుంటుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకుడు సుజిత్ కుమార్, సరిహద్దు భద్రత విభాగం కమాండెంట్ ముఖేష్‌కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపిలు జితేందర్ రెడ్డి, రమేష్‌కుమార్, ఆర్మ్డ్ రిజర్వ్ ఏసిపి నాగయ్య, కమ్యూనికేషన్ ఇన్స్‌స్పెక్టర్ రమేష్ ఇతర కేంద్ర బలగాల అధికారులు పాల్గొన్నారు.